ఉపాధిహామీ.. సౌకర్యాల లేమి!

- ఉపాధి పనులకు పెరుగుతున్న కూలీలు
- చాలాకాలంగా పంపిణీ కాని పనిముట్లు
- అందని మెడికల్ కిట్లు, టెంట్లు
- పట్టించుకోని అధికారులు

అర్వపల్లి : వ్యవసాయ పనులు పూర్తికావడంతో ప్రస్తుతం ఉపాధిహామీ పనులకు రోజురోజుకు కూలీ సంఖ్య పెరుగుతుంది. కాని ఈ కూలీలకు పనిప్రదేశంలో ప్రభుత్వం సౌకర్యాలు మాత్రం సరిగా కల్పించడం లేదు. దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కూలీలకు రాష్ట్ర ఆవిర్భావానికి ముందు నుంచే పారలు, గడ్డపారలు అందించేంది. కాని పది సంవత్సరాలుగా పారలు అందించడం లేదు. గడ్డపారలు లేవు. దీంతో ఉపాధి కూలీలు తమ పనిముట్లతోనే ఉపాధి పనికి వస్తున్నారు.


కాసర్లపహాడ్‌లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ప్రథమ చికిత్స కిట్లు కరువు..

ఉపాధి కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలికో, చేతికో గాయమైతే వెంటనే కట్లు కట్టడానికి పని ప్రదేశంలోనే ప్రథమ చికిత్స (మెడికల్ కిట్లు) ఉండాలి. కాని కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో ప్రథమ చికిత్స కిట్లు కనిపించడం లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా ప్రస్తుతం అందడం లేదు. అలాగే ఉపాధి కూలీలకు అలసటగా ఉన్నప్పుడు, భోజనం, తాగునీటి కోసం సేద తీరడానికి గతంలో టెంట్లు పంపిణీ చేసేవారు. ప్రస్తుతం ఎక్కడా టెంట్లు కూడా లేవు. గతంలో ఇచ్చినవి పాడైపోవడంతో కూలీలు చెట్ల కిందనే సేద తీరాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

12,090మంది కూలీలు పనులకు..

జాజిరెడ్డిగూడెం మండలంలో మొత్తం 12,090 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. ప్రస్తుతం ఈ వేసవిలో 1000మంది వరకు ప్రతిరోజూ పనులకు వెళ్తున్నారు. వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. మండలంలో 17గ్రామపంచాయతీలకు గాను 35పైగానే ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. వరద కాల్వలు, భూముల అభివృద్ధి, చెరువుల పూడికతీత పనులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధిహామీ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించడం లేదు



కేంద్ర ప్రభుత్వం కొంతకాలంగా ఉపాధిహామీ కూలీలకు తగు సౌకర్యాలు కల్పించడం లేదు. గతంలో ఎప్పుడో గడ్డపారలు, పార ఇతర పనిముట్లను ఇచ్చారు. కొన్నేళ్లుగా వీటిని ఇవ్వడం లేదు. వాటిని కూలీలు సొంత డబ్బులతో కొనుగోలు చేసుకోవాల్సి వస్తుంది. మెడికల్ కిట్లు కూడా ఇవ్వడం లేదు.

– మచ్చ నర్సయ్య, ఉపాధి కూలీల సంఘం నాయకుడు

ప్రతి కూలీకి పని కల్పిస్తున్నాం



ప్రతి కూలీకి ఉపాధిహామీ పథకం ద్వారా పని కల్పిస్తున్నాం. మండలంలో ప్రస్తుతం ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. తమ స్థాయిలో అవకాశం ఉన్న మేర కూలీలకు పని చేసే చోట సౌకర్యాలు కల్పిస్తున్నాం. పనిముట్లు, మెడికల్ కిట్లు కొంత కాలంగా రావడం లేదు. అవి రాగానే పంపిణీ చేస్తాం.

– సీహెచ్ ఉపేందర్, ఏపీఓ ఉపాధిహామీ పథకం

ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి రేణుక

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేటి నుంచి నిర్వహించే గడపగడపకు ప్రజాపంథా పేరుతో జరిగే ప్రజాపోరుయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జార్జిరెడ్డి వర్ధంతి, అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా పోరుయాత్రను చివ్వెంల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభిస్తారని తెలిపారు. ఎన్నో పోరాటాలు, ఎందరో ఆత్మబలిదానాలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు బతికే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడపగడపకు ప్రజాపంథా పేరుతో ప్రజల్లోకి వెళ్లి, ప్రజలను సంఘటితం చేసి, ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పార్టీ డివిజన్ నాయకులు మాలోజీ జీవన్, పీఓడబ్ల్యూ నాయకులు శైలజ, వెంకటమ్మ, పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి పాల్గొన్నారు.

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : రెండో విడతలో గొర్రెలు పొందే లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మండల పశువైద్యాధికారి బి.అర్జున్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా మొట్టమొదట మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామం ఎంపికైందని ఈ గ్రామంలో 50యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు రూ.43,750 తమ వాటా నగదును డీడీలు తీసి చెల్లించాలని సూచించారు. కాసర్లపహాడ్ గ్రామం మొదటి విడతలో ఎంపికైందని, ఆ తర్వాత మిగిలిన గ్రామాల్లో గొర్రెల పంపిణీ జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీపీఏఆర్‌పీఏ) జిల్లా నూతన కమిటీని ఇటీవల జరిగిన సంఘం జిల్లా మహాసభలో ఎన్నుకున్నారు. సంఘం గౌరవ జిల్లా అధ్యక్షుడిగా ముత్తినేని నారాయణ, అధ్యక్షుడిగా వై.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మల్లు వెంకట్రాంరెడ్డి, ముశం న ర్సిరెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, లచ్చయ్య, భూషణం, పద్మ, సుభాని, ప్రధాన కార్యదర్శిగా బెడిద సోమయ్య, ట్రెజరర్‌గా మన్నె యాదగిరి, కార్యదర్శులుగా వై.అంజయ్య, శివరామయ్య, సత్యనారాయణ, భిక్షపతి, దేవరాజు, శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, సుదర్శన్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వడదెబ్బపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి వందన

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తొండ గ్రామంలో గురువారం వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మల్లెల వందన మాట్లాడుతూ.. ప్రజలు పనులకు ఉదయం 10గంటల లోపు, సాయంత్రం 4గంటల తరువాత వెళ్లాలని సూచించారు. వడదెబ్బపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, సర్పంచ్ శాతవాహనరావు, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, మాధవి పాల్గొన్నారు.

టీబీ వ్యాధి నివారణపై అవగాహన

మండలంలోని వెలిశాల గ్రామంలో గురువారం వైద్యసిబ్బంది టీబీ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో మండల వైద్యాధికారిని మల్లెల వందన పాల్గొని మాట్లాడారు. టీబీ వ్యాధి బారిన పడితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, నాగరాజు, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీపీ మండల్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల కేంద్రంలో ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు, బిహార్ రాష్ట్ర మాజీ సీఎం బీపీ మండల్ 41వ వర్ధంతిని గురువారం పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, దడిపల్లి వెంకట్, పంది ధనుంజయ్, ఆంజనేయులు, శ్రీనివాస్, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవం


చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

నాగారం : మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో గల సీఎస్ఐ చర్చి 26వ వార్షికోత్సవాన్ని గురువారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో కరీంనగర్ అధ్యక్ష మండల బిషప్ రెవరెండం డాక్టర్ ప్రొఫెసర్ రూబెన్‌మార్క్, ప్రి స్కిల్లా పరిమళ రూబెన్‌మార్క్ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవులు అమృతరావు, పురుషోత్తం, జి.రత్నాకర్, వినీల్‌జాయ్, కడారి సోమయ్య, ప్రభాకర్, చింతపల్లి విజయ్, ముదిగొండ లాజర్, జక్కుల రాజు, జాజుల సామేల్, కర్ణాకర్, సుదర్శన్, భిక్షం, సత్తయ్య, సుధాకర్, రవి, గ్రామస్తులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

16న మోడల్‌స్కూల్ ప్రవేశపరీక్ష

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌లో 2023–24విద్యా సంవత్సరానికిగాను 6నుంచి 10వ తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 16న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కుంట రమేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 6వ తరగతిలో 100సీట్లకు, 7నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశపరీక్ష రాసే విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. 6వ తరగతి ఉదయం 10నుంచి 12గంటల వరకు, 7నుంచి 10వ తరగతులకు మధ్యాహ్నం 2నుంచి 4గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన షేక్ రాజ్‌మహ్మద్–యాకూబిల కుమారుడు షేక్ జమాలుద్దీన్ ఇటీవల మృతి చెందాడు. దీంతో వారి కుటుంబానికి గురువారం బీఆర్ఎస్ మండల నాయకుడు, అర్వపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్యయాదవ్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట షేక్ మైబెల్లి, మీరాహుస్సేన్, వేముల గణేష్, రాము, మొఘల్‌సాబ్ తదితరులు ఉన్నారు.

సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరాటం

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం టీఎస్ యూటీఎఫ్ అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు అన్నారు. గురువారం పట్టణంలో యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అవినీతికి వ్యతిరేకంగా సంఘం పోరాడుతుందన్నారు. పదోన్నతులు, బదిలీలు నిర్వహించి విద్యారంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, వెంకటయ్య, యాకయ్య, ఎస్‌కె.సయ్యద్, వీరారెడ్డి, వెంకన్న, పాపిరెడ్డి, రమేష్, అనిల్‌కుమార్ ఉన్నారు.



సూర్యాపేటటౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న రాములు

కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మల్లేపాక రవీందర్, ప్రధాన కార్యదర్శి వేము రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్, బి.శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, దేవరాజ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఓరుగంటి అంతయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.సోమయ్య, నాయకులు మారయ్య, వీఎల్ఎస్ చార్యులు, వెంకటయ్య, ఎల్లయ్య, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో ..


తిరుమలగిరిలో జెండావిష్కరిస్తున్న నాయకులు

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి


డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆత్మకూర్ (ఎస్) గ్రామ యువకులు

భానుపురి (సూర్యాపేట) : గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రం అయినప్పటికీ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలైన ఎంపీడీఓ, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, ఉపాధి హామీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెలుగు కార్యాలయాల్లో పనిచేసే వారితో పాటు పనులపై మండల కేంద్రానికి వచ్చే ప్రజలు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, కస్తూరిబా విద్యాలయాలు ఉన్నాయని, అదేవిధంగా మండల కేంద్రం నుంచి ఇంటర్ నుంచి ఇంజనీరింగ్ వరకు చదివే విద్యార్థులు నిత్యం జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు ఆటోలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. కనీసం రోజుకు మూడు ట్రిప్పుల బస్సు సర్వీస్‌ను కల్పించి విద్యార్థులు, ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు పందిరి మాధవరెడ్డి, అబ్బగాని మధు, పందిరి రాంగోపాల్ రెడ్డి, జలగం సుమంత్, మహేష్, మల్లేష్, సంతోష్ పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

తుంగతుర్తి : యాదవుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో యాదవులకు రెండో విడత గొర్రెలను పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీను, వెంకన్న, రమేష్, సూరయ్య, యాదవ సంఘం నాయకులు ఉప్పుల నాగమల్లు, వీరబోయిన రాములు, కొమ్ము లింగయ్య, గంగరాజు, లింగయ్య, రమేష్, నాగయ్య, శ్రీశైలం, లింగమల్లు, మహేష్, మల్లయ్య, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు, యాదవులు

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

అర్వపల్లి : రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా మొట్టమొదట గొర్రెల యూనిట్ల పంపిణీకి మండలంలోని కాసర్లపహాడ్ గ్రామం ఎంపిక కావడాన్ని హర్షిస్తూ గురువారం గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, యాదవ సంఘం చైర్మన్ బొడ్డు రామలింగయ్యయాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కె.వెంకన్న, లొడంగి లింగరాజు, దేవస్థాన డైరెక్టర్ మెండె సురేష్, ఉప్పుల లింగరాజు, అర్జయ్య, పస్తాల నర్సయ్య, గుడిపాటి సైదులు, కోటిలింగం, కృష్ణమూర్తి, సత్తయ్య, విజయ్, తిరుపతయ్య, శ్రీను, సైదులు, పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి మోదీ కుట్ర


కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రధాని మోదీ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్నే ధ్వంసం చేయాలని కుట్ర చేస్తున్నాడని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జ్యోతిబాపూలే, అంబేద్కర్‌ల స్ఫూర్తితో 'మనువాదాన్ని మట్టు పెడదాం– రాజ్యాంగాన్ని రక్షించుకుందాం' అనే నినాదంతో ఈనెల 16నుంచి 19వరకు జిల్లా వ్యాప్తంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ రక్షణ యాత్రకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో దళితులకు పొందుపరిచిన హక్కులు, చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ యాత్రలో అన్ని సామాజిక, ప్రజా సంఘాలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు ఒగ్గు సైదులు, బొజ్జ శ్రీను, పోలేపాక శ్రీనివాస్, యాతాకుల వెంకన్న, నరసయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ఆత్మకూర్ (ఎస్) : రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని ఎంపీపీ మర్ల స్వర్ణలత, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు నెమ్మికల్, రామన్నగూడెం, రామోజీతండాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్ప, సూర్యాపేట మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బొల్లె జానయ్య, మండల వ్యవసాయ అధికారిణి దివ్య, నెమ్మికల్, ఆత్మకూర్, రామోజీతండా, రామన్నగూడెం, ఖాశీంగూడెం గ్రామాల సర్పంచ్‌లు దావీదు, తంగెళ్ల వీరారెడ్డి, గుగులోతు పార్వతి, అనసూర్య, దర్శీ, ఎంపీటీసీ యల్లమ్మ, వనజ, భద్రాచారి, జెత్యానాయక్, వెంకన్న, బ్రహ్మంగౌడ్, వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి, అశోక్, సీఈఓ లక్ష్మారెడ్డి ఉన్నారు.


ఆత్మకూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మన్


సూర్యాపేటరూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చివ్వెంల(సూర్యాపేట) : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్ర సూర్యానాయక్ తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భుక్యా సంజీవ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, ఏపీఎం రాంబాబు, సర్పంచ్ ధరావతు రాజు, రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అన్నారు. గురువారం మండలంలోని కేఆర్‌కే తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దూపటి అంజలి, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, ఎంపీటీసీ జమ్మిలాల్, సర్పంచ్ లకావత్ శ్రీను, ఏపీఎం సైదులు, వార్డుసభ్యులు, గ్రామ కార్యదర్శి సరిత, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

సూర్యాపేట రూరల్ : రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 13వార్డు గాంధీనగర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజనూ తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు రాజేందర్‌రెడ్డి, భూక్య పూల్‌సింగ్, సీఈఓ వాసు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ కక్కిరేణి నాగయ్య, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, ఏపీఎం వెంకన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఏపీఎం నర్సయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, శ్రీను, సర్పంచ్‌లు అబ్బగాని పద్మసత్యనారాయణ, నకిరేకంటి విజయ్, యాదమ్మ, సంద వెంకన్న, మామిడి వెంకన్న, అశోక్, లతవిజయ్‌కుమార్‌రెడ్డి, సీసీ ఇద్దయ్య, గిరి, రైతులు పాల్గొన్నారు.


చివ్వెంల : ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కుమారి తదితరులు


తిరుమలగిరి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహలత


తుంగతుర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

అర్వపల్లి : హరితహారంలో భాగంగా వననర్సరీల్లో పెంచుతున్న మొక్కల సంరక్షణకు సంబంధిత పంచాయతీలు, ఉపాధి సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణకు హరితహారం, రెండో విడత గొర్రెల పంపిణీపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని, మొక్కలు ఎండిపోయిన సంచులలో తిరిగి విత్తనాలు నాటాలని సూచించారు. అలాగే రెండో విడత గొర్రెల పంపిణీపై చర్చించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, తహసీల్దార్ పి.యాదగిరిరెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, ఈసీ నగేష్, టీఏలు దీపిక, యాదమ్మ, నాగమణి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రేణుక

మిర్యాల సంత వేలం

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే వారసంతకు అధికారులు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించారు. వేలాన్ని గ్రామానికి చెందిన పెద్దింటి గణేష్ రూ.14లక్షల 60వేలకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో సర్పంచ్ కనకటి సునీతవెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్ ఎంపీపీ పరమేష్, ఉపసర్పంచ్ రమేష్, కార్యదర్శి అనిల్‌కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ అంజలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని కన్నారెడ్డికుంట తండా గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు గురువారం జెడ్పీటీసీ దూపటి అంజలి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, సర్పంచ్ లకావత్ శ్రీను, ఎంపీటీసీ జమ్మిలాల్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖురాన్ పఠనంతో పుణ్యం


విద్యార్థులను సన్మానిస్తున్న ముస్లిం మత పెద్దలు

తుంగతుర్తి: ఖురాన్ పఠనంతో పుణ్యం కలుగుతుందని ముస్లింల మత గురువు మౌలానా అబ్దుల్ అహద్ అన్నారు. మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ముస్లింల పవిత్రమైన రంజాన్ మాసంలో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఖురాన్ పఠనం పూర్తి చేసిన సందర్భంగా వారిని శా గురువారం మత పెద్దలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రంజాన్ మాసంలో ఖురాన్‌ను పఠించడం గొప్పకార్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ముస్లిం విద్యార్థులకు ఇతర సబెక్టులతో పాటు ఖురాన్‌ను చదివించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు ఎండీ నజీరొద్దీన్, మజీద్, ఉస్మాన్, నజీర్, ప్రిన్సిపల్ ఉమారెడ్డి, ఉర్దూ ఉపాధ్యాయులు షేక్.ఆశిక్ ఇలాహి, ఉపాధ్యాయులు జావిద్, ఫిరోజ్‌ఖాన్, అశ్వక్, ఖాజమొయినుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రమ్మ మృతికి సంతాపం

పెన్‌పహాడ్ : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బైరెడ్డి మట్టారెడ్డి భార్య బైరెడ్డి రామచంద్రమ్మ(103) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. దీంతో ఆమె మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి గురువారం పూలమాలలు వేసి సంతాపం ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, చిట్టెపు నారాయణరెడ్డి, ఇంద్రసేనారావు, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

కొమురమ్మ మృతికి నివాళి

నాగారం : మండలంలోని మామిడిపల్లికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు దాసరి లింగస్వామియాదవ్ మాతృమూర్తి కొమురమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్ వేర్వేరుగా మృతదేహానిన సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైఎస్సార్‌టీపీ రాష్ట్ర నాయకుడు ఏపూరి సోమన్న, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి, సోమయ్య, రమేష్‌చంద్ర, సతీష్, శ్రీను, నరేష్, సాయికుమార్, సోమలింగం ఉన్నారు.

క్రీడా ప్రాంగణం పనులు ప్రారంభం


పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ తీగల కరుణశ్రీ

నూతనకల్ : మండల కేంద్రంలోని మద్రి సత్యనారాయణరెడ్డి మినీ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్ రెడ్డి పనులు పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట కార్యదర్శి రవిశర్మ, గ్రామస్తులు ఉన్నారు.